# కనువిందుగా రామలింగేశ్వర స్వామి వారి రథోత్సవం



వైఎస్ఆర్-అన్నమయ్య
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త

## బీసీవై పార్టీ ప్రచార వాహనాలను ధ్వంసం చేసిన కేసులో ఏడుగురు అరెస్టు



పీలేరు, ఏప్రిల్ 30 ప్రభాతవార్తః పీలేరు-మదనపల్లె జాతీయ రహదారిపై మండలంలోని వేపులబైలు పంచాయతీ జంగంపల్లె సమీపంలో జరిగిన బీసీవై పార్టీ ప్రచార రథాల ధ్వంసం చేసిన ఘటనలో ఏడు మందిని అరెస్టు చేసినట్లు రాయచోటి డీఎస్పీ సయ్యద్ మహబూబ్‌బాషా తెలిపారు. మంగళవారం ఉదయం స్థానిక సీఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేవంలో ఆయన మాట్లాడారు. పై ఘటనలో రెండు వాహనాలు ధ్వంసం రెండు వాహనాలు దహనం అయినట్లు తెలిపారు. మండల అభివద్ధి అధికారి , ఎంసీసీటీం లీడర్ ఉపేందర్ రెడ్డి ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసి ప్రాథమిక సమాచారం మేరకు ఏడుగురు నిందితుల్ని అదుపులోకి తీసుకుని వారిని విచారించగా వారందరూ వైసీపీ సానుభూతి పరులని డీఎస్పీ మహబూబ్‌బాషా తెలిపారు. ఈదాడులలో మరికొంతమంది ఉన్నట్లు భావించి వారిని కూడా త్వరలోనే అరెస్టు చేస్తామని తెలిపారు. అరెస్టు అయినవారు సురేష్‌కుమార్‌రెడ్డి సునీల్‌కుమార్‌రెడ్డి, దీపు, ఖలీల్, మదు, సాయి , వెంకటరమణలుగా తెలిపారు.

# మండుటెండలోనూ మహా జనతరంగం



ఎన్నికల ప్రచారంలో భాగంగా వైయస్సార్‌సిపి అధినేత,ముఖ్యమంత్రి వైయస్.జగన్మోహన్‌రెడ్డి మంగళవారం కడప జిల్లా మైదుకూరుకు వచ్చిన వేళ...ఈ ప్రాంతం జన జాతరను తలపించింది ఆయనప్రసంగానికి కేరింతలతో చప్పట్లు కొడుతూ,అశేష జనవాహిని తమ ఆమోదం తెలిపింది.

మైదుకూరు ఏప్రిల్ 30, ప్రభాతవార్త చంద్రబాబు 2014 ఎన్నికల హామీలను గుర్తుచేస్తూ జగన్ చేసిన సైటెర్లకు జనం హర్షాతిరేకాలు వ్యక్తం చేశారు.మా నమ్మకం నువ్వే జగన్ అంటూ నినదించారు.జగనాభిమానం ముందు చిన్నబోయిన భానుడు,వైయస్సార్ సీపీ మైదుకూరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి శెట్టిపల్లె రఘురామిరెడ్డి అధ్యక్షతన జరిగిన సభలో అశేష జనవాహినిని ఉద్దేశించి జగన్ ప్రసంగించారు. మైదుకూరులోని ప్రొద్దుటూరురోడ్డులో రాయల్ కూడలికి సమీపాన ఒక వైపు సభ ఏర్పాటు చేశారు.సభా స్థలం సరిపోక పోవడం..చుట్టూ ఉన్న భవనాలు ఎక్కకుండా పోలీసులు ఆంక్షలు పెట్టడంతో మెయిన్‌రోడ్డుతో పాటుగా రాయల్ కూడలి దాటి బద్వేల్ రోడ్డు మార్కెట్ వరకు జనంతో నిండి పోయింది.నిప్పులు కురిపించిన భానుడి తీక్షణత సైతం ప్రజాభిమానం ముందు చిన్నబోయింది.సంక్షేమ సారధి,అభివృద్ధి ప్రధాత అయిన జగన్‌కు వైయస్సార్సీపికుటుంబ సభ్యులుఘన స్వాగతం పలికారు.సభకు వచ్చిన వారితో రాయల్ కూడలి నిండి పోయింది.నీలం,తెలుపు,ఆకు పచ్చరంగులతో కూడిన వైయస్సార్సీపీ జెండాలతో ఆ ప్రాంతం కొత్త కళను సంతరించుకుంది.నియోజకవర్గం నలు మూలల నుండి వేలాదిగా వైయస్సారీపీ కార్యకర్తలు,నాయకులు ప్రజా ప్రతినిధులు,అభిమానులు భారీగా తరలివచ్చారు.ఒక వైపు సూర్యుడు నిప్పులు కురిపిస్తున్నా లెక్క చేయకుండా సీఎం జగన్‌ను కనులారా చూసేందుకు మధ్యాహ్నం 12గంటల నుండి అక్కడే వేచిఉన్నారు.అప్పుడు మొదలైన జనం రాక సీఎం వచ్చే సమయానికి మరింత పెరిగింది.మధ్యాహ్నం 2గంటలకు సీఎంజగన్ సభా స్థలికి చేరుకున్నారు.2:45గంటలకు ఆయన సభ ముగిసింది.అప్పటి వరకు మండుటెండలో మహిళలు,వృద్దులు,యువతి యువకులు జగన్‌ను చూస్తూ అలానే ఉండి పోవడం విశేషం.అనంతరం ఆయన ప్రసంగం ప్రారంబించారు.రాష్టంలో 175 అసెంబ్లీ,25 పార్లమెంటు స్థానాలు గెలవాల్సిందే..ఎక్కడా తగ్గేదే లేదు.గెలవడానికి మనం సిద్దమేనా? అని జగన్ ప్రశ్నించినపుడు,సిద్దమే అని జనం ముక్తకంఠంతో పెద్దపెట్టున నినాదాలు చేశారు.ఈ సంధర్బంగా గెలుపు విషయంలో ఎక్కడా తగ్గెదెలేదని సీఎం జగన్ అన్నపుడు జనం నుంచి పెద్దఎత్తున స్పందన కనిపించింది.ఆడబిడ్డ పుడితే 25వేలు డిపాజిట్ చేస్తామని హామి ఇచ్చారని,ఇంటికో ఉద్యోగం.లేక పోతే నిరుద్యోగ భృతి ఇస్తామని,మేని ఫెస్టోలో పొందపరిచిన హామీలు అమలు చేశారా అని ప్రశ్నించినపుడు మోసాల బాబు ఏమిచేయలేదని యువతకేరింతలు కొడుతూ ..సీఎం సీఎం సీఎం జగన్ అంటూ నినాదాలతో హోరెత్తించారు.సంక్షేమ పథకాలు కావాలంటే ఫ్యానుగెలవాలని కొరారు.చంద్రబాబు హయాంలో 31వేల ఉద్యోగాలు ఇచ్చాడని,అదే జగన్మోహన్ రెడ్డి 58నెలల కాలంలో2.31లక్షల ఉద్యోగాలు ఇచ్చామన్నారు.బాబు ఇచ్చిన రిపోర్టు,జగన్ రిపోర్టును ఒకసారి చూడమని.అలాగే డెవలఫ్‌మెంటువిషయం మాట్లాడుతూ గ్రామాలలో రైతు భరోసా కేంద్రాలు తెచ్చింది మేము కాదా అని గుర్తుచేశారు.అలాగే ఉచిత విధ్యుత్,పంటల భీమా,గిట్టుబాటు ధరలు,పెట్టుబడి సాయంగా రైతుభరోసా కేంద్రతాలు ఇచ్చింది 58నెలల కాలంలోనన్నారు.నాన్యమైన విత్తనాలు,పురుగు మందులు ,దళారీలు లేకుండా పంటల కొనుగోలు చేసింది మేముకాదా అని అడిగారు.మీబిడ్డ మీకు మేలు చేసింటే మరొక్క సారి ఆశీర్వదించాలని కోరారు.మే13వతేది జరుగు ఎన్నికల్లో ఫ్యాను గుర్తుకు ఓటు వేసి మన పెద్దాయన,నా తండ్రిలాంటి వారు శెట్టిపల్లె రఘురామిరెడ్డిని,నా తమ్ముడు వైయస్.అవినాష్‌రెడ్డినిగెలిపించవలసినదిగా కోరారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే అభ్యర్ది శెట్టిపల్లె రఘురామిరెడ్డి.ఎంపి అభ్యర్ది వైయస్.అవినాషరెడ్డి,ఎమ్మెల్సీ రమేష్ యాదవ్ తదితర వైయస్సాసీపీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గోన్నారు.

## ప్రజల కోసం చిత్తశుద్ధితో పని చేస్తా..
### నాకు ఒక అవకాశం ఇవ్వండి...

రాజంపేట, ఒంటిమిట్ట ప్రచారంలోతెలుగుదేశం అభ్యర్థి బాలసుబ్రమణ్యం



రాజంపేట అర్బన్, ఏప్రిల్ 30 ప్రభాతవార్త

రాజంపేట నియోజకవర్గంలో తెలుగుదేశం తెలుగుదేశం పార్టీ ప్రచారం హోరెత్తుతోంది. సుగవాసి బాలసుబ్రమణ్యం ఆధ్వర్యంలో ఒంటిమిట్ట మండలం పరిధిలో జోరుగా ఇంటి ఇంటికి ప్రచారం.అడుగు అడుగునా బ్రహ్మరథం పడుతున్న ప్రజలు.మండల పరిధిలో బాలసుబ్రమణ్యం మండపం పల్లి, మారాయిగారిపల్లి, పెద్దూరు, మల్లంపేట, అరుంధతివాడ, రామచంద్రపురం , గ్రామ పంచాయతీలలో టీడీపీ,జనసేన,బీజేపీ నాయకులు, కార్యకర్తలు , అభిమానులతో ఇంటి ఇంటికి ఎన్నికల ప్రచార కార్యక్రమాన్ని మొదలుపెట్టారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ పోలి సుబ్బారెడ్డి, రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు మల్లెల శ్రీవాణి , మాజీ ఆర్టీసీ జోనల్ చైర్మన్ ఎద్దుల సుబ్బరాయుడు ,ఎంపీటీసీ నక్కల భాషా ,సచివాలయం కన్వీనర్ రఘురాం రెడ్డి , ముద్దుకృష్ణారెడ్డి,విష్ణువర్ధన్ రెడ్డి,చంద్రమౌళి నాయుడు, శంకర్ రెడ్డి, కొత్తపల్లి బొబ్బిలి రాయుడు, టిడిపి -జనసేన-బిజెపి పార్టీల నాయకులు కార్యకర్తలు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొనడం జరిగింది. మరో వైపు పెన్నా నది పరివాహక గ్రామాలు చిన్న కొత్తపల్లి, పెద్దకొత్తపల్లి, తప్పిటవారిపల్లె ,గంగ పేరూరు గ్రామాలలో సుగవాసి శ్రీనివాసులు స్థానిక నేతలతో కలిపి ప్రచారం నిర్వహించారు. మరోవైపు రాజంపేట మున్సిపాలిటీ పరిధిలో తెలుగుదేశం నాయకులు పలు వార్డుల్లో గుల్జార్ బాషా, షామీర్ బాషా, అబూబకర్, టి.లక్ష్మీనారాయణ ,వెంకటేశ్వర్లు నాయుడు, కొల్లి శ్రీనివాసులు , కూచివారిపల్లె గ్రామపంచాయతీ లోని తుమ్మల అగ్రహారం, రైల్వే స్టేషన్, ఎన్టీఆర్ కాలనీ ప్రాంతాలలో తెలుగుదేశం నాయకులు ఆమ్మినేని వెంకటయ్య, టెక్సమో మల్లికార్జున్, వెంకటేశ్వర్లు, గునకల చిన్న తదితరులు ప్రచారంలో పాల్గొన్నారు.

## రాష్ట్రంలో శాంతిభద్రతలు క్షీణించాయి
### బిజెపి ఎంపి అభ్యర్థి కిరణ్‌కుమార్‌రెడ్డి



కురబలకోట, ఏప్రిల్ 30 ప్రభాతవార్త :

రాష్ట్రంలో శాంతి భద్రతలు క్షీణించాయని రాజంపేట బిజెపి ఎంపి అభ్యర్థి నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డి ఆరోపించారు. మంగళవారం మండల కేంద్రమైన కురబలకోటలో జరిగిన ఎన్నికల ప్రచార ర్యాలీలో పాల్గొని ప్రసంగించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో వైసిపి హాయాంలో సామాన్య ప్రజలకు రక్షణ కరువైందన్నారు. వైసిపి ఆగడాలు మితిమీరిపోయాయని చెప్పారు. రాష్ట్రంలో ఇసుక, మద్యం, ఎర్రచందనం, భూకబ్జాలు, దౌర్జన్యాలు పెట్రేగిపోయాయని ధ్వజమెత్తారు. సిఎం జగన్ సొంత భాబాయ్ హత్యకేసు ఐదేళ్ళు గడుస్తున్నా ఇంతవరకు నిగ్గుతేల్చలేదు. బిసి నాయకుడు సొంత పార్టీ పెట్టుకొని ప్రచారం కొనసాగిస్తున్న పుంగనూరులో వైసిపి మూకలు ప్రచార వాహనాలపై నిప్పుపెట్టి బీభత్సం సృష్టించారు. దీని వెనుక మంత్రి, ఎంపి, ఎమ్మెల్యేల హస్తం ఉందని ఆయన ఆరోపించారు. శాంతిభద్రతలకు మారుపేరైన తంబళ్ళపల్లె నియోజకవర్గంలో ప్రజలకు రక్షణ కరువై భయభ్రాంతులకు గురవుతున్నారని ఆరోపించారు. స్వచ్ఛ, స్వేచ్ఛ సుపరిపాలన కోసం ఈ ధపా బిజెపి, టిడిపిలకు ఓట్లు వేసి గెలిపించాలని ఆయన అభ్యర్థించారు. తంబళ్లపల్లె టిడిపి అభ్యర్థి దాసరపల్లె జయచంద్రారెడ్డి మాట్లాడుతూ చింతపండు ప్రాసెసింగ్ యూనిట్ ద్వారా మహిళలకు ఎంతో ఉపాధినిచ్చే పథకాన్ని నీరుగార్చారని ఆరోపించారు. తంబళ్లపల్లె యువతకు అన్ని విధాలుగా ఉపాధి కల్పించేందుకు శక్తివంచన కృషి చేస్తానని తెలిపారు. దాసరిపల్లె జయచంద్రారెడ్డి మండల కేంద్రమైన కురబలకోట, బిసి కాలనీ, జిఆర్‌కాలనీల్లో ఇంటింటా ప్రచారం నిర్వహించి టిడిపి మెన్‌పేస్టు కరపత్రాలను పంచుతూ ఓట్లు వేయాలని ప్రచారం నిర్వహించారు. జంగావారిపల్లె క్రాస్ నుంచి కురబలకోట వరకు బిజెపి అభ్యర్థి నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డి, టిడిపి అభ్యర్థి జయచంద్రారెడ్డితో కలసి ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర మాజీ మంత్రి పనబాకలక్ష్మీ, బిజెపి నాయకులు చల్లపల్లె నరసింహారెడ్డి, సాయిలోకేష్, గోపాల్‌రెడ్డి, టిడిపి నాయకులు సురేంద్రయాదవ్, రాఘవరెడ్డి, ఎల్లారెడ్డి, వైజి.సురేంద్ర, రమణ, భూమిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జగన్‌తోనే సంక్షేమ పథకాలు సాధ్యం
### వైకాపా ఎమ్మెల్యే అభ్యర్థి నిస్సార్‌అహ్మద్



మదనపల్లె, ఏప్రిల్ 30 ప్రభాతవార్త :

వైకాపా ప్రభుత్వం మళ్ళీ అధికారంలోకి వస్తేనే సంక్షేమ పథకాలను ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి కొనసాగిస్తారని నియోజకవర్గ ఎమ్మెల్యేఅభ్యర్థి నిస్సార్‌అహ్మద్ తెలిపారు. మంగళవారం నిమ్మనపల్లె మండలంలోని వెంగంవారిపల్లె పంచాయితీలో ఆయన మాజీ ఎమ్మెల్సీ నరేష్‌కుమార్‌రెడ్డితో కలసి విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన వైకాపా ప్రభుత్వం ఐదేళ్ళలో చేపట్టిన సంక్షేమ పథకాల గురించి కరపత్రాల ద్వారా ప్రజలకు వివరించారు. ఈ ఎన్నికల్లో వైకాపాను ఆదరించి గెలిపించాలని కోరారు. మోసపూరిత హామీలతో ఎన్నికల ప్రచారానికి వస్తున్న టిడిపి నాయకులకు ఎన్నికల్లో బుద్ధి చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నవీన్, మండల కన్వీనర్ సదాశివారెడ్డి, జడ్పిటిసి రమణారెడ్డి, సింగల్‌విండో ఛైర్మెన్ రెడ్డిశేఖర్‌రెడ్డి, ఎంపిపి నరసింహులు, సీనియర్ నాయకులు ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, శ్రీనివాసులురెడ్డి, నవాజ్, ఎంపిటిసి రఫి పాల్గొన్నారు. అనంతరం మంగళవారం సాయంత్రం రూరల్ మండలంలోని కొటావారిపల్లె పంచాయితీ పాకాలావారిపల్లెలో మాజీ ఎమ్మెల్యే దేశాయ్ తిప్పారెడ్డితో కలసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగనన్నతోనే సంక్షేమపథకాలు సాధ్యం అవుతాయని టిడిపి మోసపూరిత హామీలు నమ్మవద్దంటూ తెలిపారు.

## సంక్షేమ పథకాల అమలు జగన్‌తోనే సాధ్యం



వేంపల్లె, ఏప్రిల్ 30, ప్రభాతవార్త ః రాష్ట్రంలో ప్రజలు మెచ్చేలా, లబ్ధి పొందేలా సంక్షేమ పథకాల అమలు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే సాధ్యమని సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సతీమణి వైఎస్ భారతిరెడ్డి అన్నారు. వేంపల్లెలో మంగళవారం మండల వైఎస్ఆర్‌సీపీ కన్వీనరు చంద్ర ఓబుళరెడ్డి ఆధ్వర్యంలో ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి సతీమణి సమతారెడ్డి, శాసనమండలి డిప్యూటిమాజీ ఛైర్మన్ ఎస్‌వి సతీష్‌రెడ్డితో కలిసి ఆమె ప్రచారం నిర్వహించారు. మరోపక్క శాసనమండలి డిప్యూటిమాజీ ఛైర్మన్ ఎస్‌వి సతీష్‌రెడ్డి, ఎంపీపీ గాయత్రి, జేసీఎస్ కన్వీనరు ఆర్.శ్రీనులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గడపగడపకు వెళ్లి సీఎం జగన్ చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాల గురించి వివరించారు. ఈ ఎన్నికల్లో కూడా సీఎం జగన్, ఎంపీ అవినాష్‌రెడ్డిలను గెలిపించేందుకు ఫ్యాను గుర్తుపై ఓట్లు వేసి అఖండ మెజార్టీ అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లైస్ డైరెక్టరు షబ్బీర్‌వలి, మైనింగ్ డైరెక్టరు సల్మా, షాదీఖానా ఛైర్మన్ షేక్షావలి, మండల ఉపాధ్యక్షుడు బాబాషరీఫ్, ఎంపీటీసీ భారతి, కోఆప్షన్ సభ్యులు హసానయ్య, మాజీ ఉప సర్పంచి మునీర్, కార్యకర్తలు చాను, షామీర్‌బాషా, జిలాన్‌బాషా, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర అభివృద్ధి టిడిపితోనే సాధ్యం
## - టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి మండిపల్లి, మాజీ ఎమ్మెల్యే ద్వారక



రామాపురం, ఏప్రిల్ 30, ప్రభాత వార్త :

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే చంద్రబాబు ముఖ్యమంత్రి అయితే సాధ్యమవుతుందని రాయచోటి టిడిపి ఎమ్మెల్యే అభివృద్ధి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే గడికోట ద్వారకనాథరెడ్డిలు అన్నారు. మండలంలోని కసిరెడ్డిగారిపల్లె పంచాయతీలోని కొత్తపల్లె హరిజనవాడ, శివశంకరాపురం, గువ్వలచెరువు గ్రామాలలో మంగళవారం రేఖం బ్రదర్స్ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. నాయకులకు గ్రామాలలో మహిళలు ప్రజలు వారికి పూలమాలలు వేసి హారతులు ఇచ్చి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం గువ్వలచెరువు బస్టాండులో వారు రోడ్డు షో జనంతో కిక్కిరిసి పురవీధులు స్వచ్ఛందంగా అభిమానంతో వేలాది మంది కార్యకర్తలు పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ వైసిపి ఆరాచక పాలనకు చరమగీతం పాడాల్సిన సమయం ఆసన్నమైయిందని, తెలుగుదేశం కూటమి రాయచోటి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి మండిపల్లి రాంప్రసాద్‌రెడిని గెలిపించాలని ద్వారకనాథరెడ్డి పిలుపునిచ్చారు. మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ మే 13న జరగనున్న ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. రాజంపేట బిజెపి పార్లమెంట్ అభ్యర్థి కిరణ్‌కుమార్‌రెడ్డి కమలం గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. అలాగే సాయంత్రతం నల్లగుట్టపల్లె పంచాయతీ బి రాచపల్లెలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు.40 కుటుంబాలు వైసిపి నుంచి టిడిపిలో చేరిక మండలంలో మంగళవారం నిర్వహించిన టిడిపి ఇంటింటి ప్రచారంలో భాగంగా రేఖం బ్రదర్స్ ఆఆధ్వర్యంలో 40 కుటుంబాలు మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి, ద్వారకనాథరెడ్డి సమక్షంలో వైసిపి నుంచి టిడిపిలో చేరారు. పార్టీలో చేరిన వారిలో రేఖం బ్రదర్స్ నాగరాజ, ఎంపిటిసి చిన్నక్క, ఎర్రనాగి ఓబులేసు, ఏనుగుల బాబులు పలువురు ఉన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటి చైర్మన్ ఎం. రమేష్‌రెడ్డి, చంద్రమౌళి, రేఖం అంజి బ్రదర్స్ చిట్టి రెడ్డెయ్య, ఏనుగుల సుధాకర్, ఈశ్వరయ్య, వెంకటేష, సుభహాన్, అజాం, ధర్మయ్య, ఎస్. అంజనారెడ్డి, సిలికాంపల్లె శివారెడ్డి, రామచంద్రారెడ్డి, సురం శివారెడ్డి, గోవిందరెడ్డి, రెడ్డికుమార్‌రెడ్డి, దాసప్ప, రాజా నాయక్, మాజీ సర్పంచ్ సీతారాం నాయక్, హరిప్రసాద్, బి. సుబ్బయ్య, కదిరప్పనాయుడు, ఉమ్మడి పార్టీల నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

## ఏసిబి వలలో ట్రాన్స్‌కో ఏఈ



కురబలకోట, ఏప్రిల్ 30 ప్రభాతవార్త :

లంచం తీసుకొంటూ ఏసిబి రెడ్‌హ్యాండ్‌డుగా కురబలకోట ట్రాన్స్‌కో ఏఈ వెంకటరత్నంను పట్టుకొన్న ఉదంతం మంగళవారం జరిగింది. ఏసిబి అధికారుల కథనం మేరకు మండలంలోని చింతమాకుపల్లెకు చెందిన మధూకర్‌రెడ్డి వ్యవసాయ రంగానికి విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ కోసం గత ఏడాది నవంబర్‌లో ధరఖాస్తు చేశారు. మంజూరు కావడంతో ట్రాన్స్‌పార్మర్‌ను ఏర్పాటు చేయాలని రైతు మధూకర్‌రెడ్డి పలుమార్లు విన్నవించారు. ట్రాన్స్‌కో కార్యాలయం చుట్టూ తిరిగాడు. ట్రాన్స్‌కో ఏఈ రూ.35వేలు డిమాండ్ చేశారు. ఎట్టకేలకు రూ.32వేలు ఇచ్చేటట్లు రైతు వద్ద కుదుర్చుకొన్నాడు. అంగళ్ళులోని ప్రైవేటు కళాశాలకు సమీపంలో టి.దుకాణంలో ట్రాన్స్‌కో ఏఈకి రైతు లంచం ఇస్తుండగా కడప ఏసిబి అధికారులు వలపన్ని పట్టుకొన్నారు. ఏఈ దగ్గర నుంచి రూ.32వేలు స్వాధీనంచేసుకొని అరెస్టు చేశారు. కడప ఏసిబి డిఎస్‌పి గిరిధర్ ఆధ్వర్యంలో కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## ఫెయిల్ అయిన విద్యార్థులకు ప్రత్యేక తరగతులు



లక్కిరెడ్డిపల్లె,ఏప్రిల్ 30,ప్రభాతవార్త:

10వ తరగతి,ఇంటర్ లో ఫెయిల్ అయిన విద్యార్థులు ప్రత్యేక తరగతులకు తప్పకుండా హాజరై మళ్ళీ చదువుకోవాలని ఎంఈఓ 1 చక్రనాయక్,ఎంఈఓ 2 వెంకటసుబ్బయ్యలు పేర్కొన్నారు.మంగళవారం ఏపి మోడల్ స్కూల్ లో పదవ తరగతి,ఇంటర్మీడియట్ లో ఫెయిల్ అయిన విద్యార్థుల ప్రత్యేక తరగతులను వారు పరిశీలించారు.ఈ సందర్భంగా ఎంఈఓ 2 వెంకటసుబ్బయ్య గణితమును విద్యార్థులకు బోధించారు.ప్రతిరోజు ప్రత్యేక తరగతులకు హాజరై చదివి పాస్ కావాలని విద్యార్థులకు సూచించారు.అనంతరం 2024-25 విద్యా సంవత్సరానికి సంబంధించి విద్యా కానుక మే నెల 5వ తేదీన మండలానికి చేరుకుంటుందని సామాగ్రి,పాఠ్యపుస్తకాలు,యూనిఫామ్ నిల్వ ఉంచడానికి గదులను వారు పరిశీలించారు.పాఠశాలలకు పంపిణీ చేసినంతవరకు జాగ్రత్తగా చూసుకోవాలని ఇబ్బందికి సూచించారు.ఈ కార్యక్రమంలో సిబ్బందివిజయ,వాచ్మెన్ వెంకటరమణ విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉపాది తో కూలీలకు ఎంతో మేలుఏపీఓ నాగరాజు



వీరబల్లి, ఏప్రిల్ 30,ప్రభాతవార్త :

మండలంలోని ఉపాధి పనులతో 12 గ్రామ పంచాయితీలలో ప్రజలకు ఎంతో మేలు జరుగుతోందని ఎపీఓ నాగరాజు తెలలిపారు. మంగళవవారం ఆయన విలేఖర్లతో మాట్లాడుతూ మండల వ్యాప్తంగా 3500 మంది పైగా ఉపాధి కల్పిస్తున్నామని తెలిపారు. ప్రతి ఒక్క కూలికి రోజుకు 300రూపాయలు కూలి పడేలా పనులు చేయిస్తున్నట్లు ఆయన తెలిపారు. ముఖ్యంగా ఎండ తీవ్రత ఎక్కువగా ఉండడం వల్ల కూలీలకు ఓఆర్యస్ ప్యాకెట్లు, నీళ్ల సంబంధిత పీల్డ్ అసిస్టెంట్లు వద్ద ఉంచామన్నారు. ప్రతి ఒక్కరూ తమకు కేటాయించిన కొలతలలో ఒక్క మీటరు పని చేయాలన్నారు. ఎక్కడా కూడా ప్రమాదాలు జరగకుండా చూసుకోవాలన్నారు.

## అరవింద కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో కంటి పరీక్షలు

పీలేరు, ఏప్రిల్ 30 ప్రభాతవార్తః స్థానిక డిపో ఆవరణంలో తిరుపతి శ్రీఅరవింద కంటి ఆసుపత్రి వారి సౌజన్యంతో ఆర్టీసీ ఉద్యోగులకు కంటి పరీక్షలు నిర్వహించి వారికి మందులు పంపిణీ చేశారు.



ఈకంటి పరీక్షలకు ఆర్టీసీ ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొన్నట్లు డిపో మేనేజరు బండ్లకుమార్ , ఆరవింద్ వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## ఎస్ఈబీ ఆధ్వర్యంలో కలకడ మండలంలో రెండు కేసులు నమోదు



పీలేరు, ఏప్రిల్ 30 ప్రభాతవార్తః

నియోజకవర్గంలోని కలకడ మండలంలో పీలేరు ఎస్ఈబీ వారికి అందిన ర భస్య సమాచారం మేరకు మంగళవారం ఉదయం కలకడ మండలం ముడియంవారిపల్లె వద్ద తనికీచేస్తుండగా సైపుల్లా వద్ద 40 డ్యూటీ పెయిడ్ లిక్కర్ బాటిల్ స్వాధీనం చేసుకుని కేసు నమోదుచేశామన్నారు. అలాగే కదిరాయచెరువు వద్ద తనిఖీచేస్తుండగా సుధాకర్ వద్ద 30 డ్యూటీపెయిడ్ లిక్కర్ బాటిల్ స్వాధీనం చేసుకుని కేసు నమోదుచేసినట్లు ఎస్ఈబీ సీఐ శ్యాంప్రసాద్ తెలిపారు. ఈదాడిలో ఎస్సై లక్ష్మీనరసయ్య, సిబ్బంది యోగానంద, గిరిబాబు,సుధాకర్, సురేష్, రమేష్, జయభాను, గంగా మహేశ్వరిలు పాల్గొన్నారు.

## బాలిక అదృశ్యం - కేసు నమోదు



చిన్నమండెం, ఏప్రిల్ 30(ప్రభాతవార్త):

మండలంలోని చిన్నర్సుపల్లె నివాసి బుసర శేఖర్ కుమార్తె సుస్మిత(17) అనే బాలిక అదృశ్యమైనట్లు ఎస్ఐ రమేష్‌బాబు తెలిపారు. ఈ నెల 27వ తేదీ సాయంత్రం 6 గంటల నుండి సుస్మిత కనిపించలేదని బాధితురాలి తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

## ఏఎస్ఐకు సన్మానం

మదనపల్లెక్రైం, ఏప్రిల్ 30 ప్రభాతవార్త :

ఆరోగ్యంగా పదవీవిరమణ చేయడం అభినందనీయమని డిఎస్పి ప్రసాద్‌రెడ్డి అన్నారు. మంగళవారం ఏఎస్ఐ రెడ్డప్ప పదవీవిరమణ చేయడంతో సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. పోలీస్‌శాఖలో 40ఏళ్ళ



పాటు క్రమశిక్షణతో భాద్యతాయుతంగా విధులు నిర్వహించడం గర్వించదగ్గ విషయమన్నారు. అనంతరం ఆయనకు జ్ఞాపికలు అందజేసి శాలువలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో రెండవ పట్టణ సిఐ యువరాజ్, ఎస్ఐ వెంకటసుబ్బయ్య,ఏఎస్ఐలు ఇమామ్‌సాహెబ్, వైవి.రమణ, చంద్రయ్య, బాషా తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల నియమాలను అభ్యర్థులు పాటించాలి

## - ఎన్నికల పరిశీలకుడు కునాల్ సిల్కీ



పులివెందుల, ఏప్రిల్ 30, ప్రభాతవార్త ః

ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులందరు ఎన్నికల కమీషన్ జారీ చేసిన నియమ, నిబంధనలకు అనుగుణంగా వ్యవహరించాలని ఎన్నికల పరిశీలకుడు కునాల్‌సిల్క్ అన్నారు. మంగళవారం పులివెందులలోని ఎన్నికల రిటర్నింగ్ కార్యాలయంలో అసెంబ్లీ స్థానానికి పోటీ చేస్తున్న అభ్యర్థులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభ్యర్థులందరూ ఎన్నికల నిబంధనలకు అనుగుణంగా వ్యవహరించాలని, ఈ విషయంలో ఎన్నికల కమీషన్ జారీ చేసిన లాగ్5 పుస్తకంలోని నియమాలను పాటించాలని, లేనిచో అభ్యర్థిత్వాన్ని రద్దు చేయడం జరుగుతుందన్నారు. ఎక క్కడైనా బ్యానర్లు ప్రదరి ్శంచాలన్నా అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. ముఖ్యంగా ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ భవన సముదాయాల్లో ఎన్నికలకు సంబంధించిన పోస్టర్లను ప్రదర్శించకూడదన్నారు. అదే విధంగా ప్రైవేటు భవనాలలో ఉంచాలంటే తప్పకుండా వారి అనుమతి తీసుకోవాలన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా పంపిణీ చేసే పాంప్లేట్స్ ప్రింగ్ చేశారు, అదే విధంగా ప్రింటింగ్ యాజమాన్యం పేరు కూడా ప్రింట్ చేయడంతో పాటు పాంప్లెట్ కాపీని కూడా తమకు ఇవ్వాలన్నారు. సాధారణ ఎన్నికలు 2024 నియమావళి ప్రకారం సభలు, అనుమతులకు, ఇతర కార్యకలాపాల కోసం వచ్చే దరఖాస్తులను ఎన్నికల నియమాలకు లోబడి అనుమతులు మంజూరు చేస్తుందని తెఇలపారు. ఎన్నికల ప్రచార సభలకు, సమావేశాలకు అనుమతులు తీసుకోవాలని, నిబంధనలకు లోబడి వెంటనే అనుమతులు తీసుకోవాలని, నిబంధనలకు లోబడి వెంటనే అనుమతులు మంజూరు వస్తాయని తెలిపారు. అలాగే ఎన్నికల ఖర్చు రూ.40లక్షలు దాటకూడదని, ఎన్నికలకు సంబంధించిన ఖర్చు పెట్టిన మొత్తానికి సంబంధించి ఒక రిజిష్టరు నిర ్వహిస్తూ ప్రతి ఒక్క ఖర్చును అందులో నమోదు చేయాలన్నారు. అన్నిరకాల రిజిష్టర్లు తప్పకుండా రాయాలన్నారు. అలాగే ఎన్నికల నిబంధనలు తప్పకుండా పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రిటర్నింగ్ అధికారి వెంకటేష్, పులివెందుల డీఎస్పీ వినోద్‌కుమార్, మున్సిపల్ కమీషనరు వెంకట రమణారెడ్డి, శాసనసభకు పోటీ చేసే అభ్యర్థులు, తదితరులు పాల్గొన్నారు.

## భర్త గెలుపుకోసం భార్య, తనయుడు ప్రచారం



రామసముద్రం, ఏప్రిల్ 30 ప్రభాతవార్త :

మండల కేద్రంలో వైసిపి అభ్యర్తి నిస్సార్‌అహ్మద్ గెలుపుకోసం నిస్సార్‌అహ్మద్ సతీమణి తస్‌మీమ్ కుమారుడు హామీద్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఇంటింటికి తిరిగి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న నిస్సార్‌అహ్మద్‌కు ఎంపి అభ్యర్థిగా పోటీ చేస్తున్న పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డికి ఫ్యాన్ గుర్తుపై ఓట్లేసి గెలిపించాలని వారు కోరారు. నియోజకవర్గం మండల అభివృద్ధి చెందాలంటే నిస్సార్‌అహ్మద్ ఎంపి మిథున్‌రెడ్డిని గెలిపించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కుసుమకుమారి, రామచంద్రారెడ్డి, మస్తాన్, సుబ్రమణ్యం, నందారెడ్డి, ప్రకాష్ ప్రభాకర్, చికెన్‌బాబు, గౌడ్‌బాషా, ఇమ్రాన్, సోము, హరి, బాబా బంక్ బాబు, మనోహర్, శ్రీనివాసులు, చాకల అంజమ్మ వైసిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ, వైకాపాలు రాహు, కేతువులు

వేంపల్లె, ఏప్రిల్ 30, ప్రభాతవార్త ః



కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం, రాష్ట్రంలోని వైకాపా ప్రభుత్వం రాహు, కేతువులుగా దాపురించాయని రాజ్యసభ మాజీ సభ్యుడు, కాంగ్రెస్ రాష్ట్ర మీడియా ఛైర్మన్ ఎన్.తులసిరెడ్డి ధ్వజమెత్తారు. మంగళవారం వేంపల్లెలో ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. కేంద్రంలోని బీజేపీ దేశాన్ని అప్పుల భారత్ చేసిందని, రాష్ట్రంలోని వైఎస్ఆర్‌సీపీ ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల ఆంధ్రగా మార్చిందని ఆయన అన్నారు. గత ప్రభుత్వాలు సంపాదించిన ప్రభుత్వ రంగ సంస్థల ఆస్తులను మోడీ ప్రభుత్వం అమ్మకానికి పెట్టిందన్నారు. విమానాశ్రయాలు, రైల్వేస్టేషన్లు, ప్రభుత్వ రంగ సంస్థలు ఎల్ఐసీ లాంటి సంస్థలను అమ్మకానికి పెట్టిందన్నారు. రాష్ట్రంలో శాంతి భద్రతలు పూర్తిగా క్షీణించాయని తెలిపారు. ప్రజల ధన, మాన, ప్రాణాలకు రక్షణ లేదన్నారు. రౌడీలు రాజ్యమేలుతున్నారన్నారు. అరాచక ఆంధ్రప్రదేశ్ అయిందన్నారు. అటు కేంద్రంలో, ఇటు రాష్ట్రంలో మళ్లీ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాల్సిన చారిత్రక అవసరం ఎంతైనా ఉందన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రాష్ట్రంలో ఆరు సూత్రాల కార్యక్రమం అమలు అవుతుందన్నారు. రూ.2లక్షల వరకు వ్యవసాయ రుణాల మాఫీ, రూ.500కే వంటగ్యాస్ సిలిండరు సరఫరా, ప్రతి నిరుపేద కుటుంబానికి ఏడాదికి రూ.లక్ష ఆర్థిక సాయం, రాష్ట్రానికి సంజీవిని లాంటి ప్రత్యేకహోదా, రాయలసీమకు, ఉత్తరాంధ్రకు బుందేల్‌కండ్ తరహా అభివృద్ధి ప్యాకేజీ, పోలవరం, కడప జిల్లాలో సెయిల్ ఆధ్వర్యంలో ఉక్కు కర్మాగారం, రాజధానితో సహా విభజన చట్టంలో పేర్కొని అపరిష్కృతంగా ఉన్న అన్ని సమస్యలను పరిష్కరిస్తారన్నారు. హస్తం గుర్తుకుఓట్లు వేసి కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని కోరారు.

## ఏపి మోడల్‌స్కూల్ ఫలితాల విడుదల

రామసముద్రం, ఏప్రిల్ 30 ప్రభాతవార్త :

మండల కేంద్రంలోని ఊలపాడు పంచాయితీలో దిన్నెపల్లె వద్ద ఉన్న ఆదర్శ పాఠశాలలో ఆరవ తరగతి ప్రవేశ పరీక్ష పలితాలు వెలబడినట్లు ప్రిన్సిపాల్ మునుస్వామినాయక్ తెలిపారు. తల్లిదండ్రులు విద్యార్థుల మార్క్భ మెమోను ఆన్‌లైన్‌లో తీసుకోవాలని కోరారు. అర్హత కలిగిన విద్యార్థులకు పాఠశాలలో అడ్మిషన్‌లు ఇవ్వబడునని ప్రిన్సిపాల్ తెలిపారు.

## నేడు వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి నిస్సార్ ఎన్నికల ప్రచారం

రామసముద్రం, ఏప్రిల్ 30 ప్రభాతవార్త :



రామసముద్రం మండలంలోని అరికల పంచాయితీలో నేడు వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి నిస్సార్‌అహ్మద్ ఎన్నికలప్రచారం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈసందర్భంగా ముందుగా వైసిపి నాయకులు,కార్యకర్తలు బైక్‌ర్యాలీ నిర్వహించారు. ఈ ప్రచార కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే తిప్పారెడ్డి, మాజీ ఎమ్మెల్సీ నరేష్‌కుమార్‌రెడ్డిలు పాలొననున్నట్లు తెలిపారు. స్కూటర్ ర్యాలీలో సచివాలయ కన్వీనర్ రమణారెడ్డి, హరినాథ్‌రెడ్డి, శ్రీనివాసులురెడ్డి, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

10 ఎంపిఎల్‌జెపిజి

## కిరణ్‌కుమార్‌రెడ్డికి కురబలకోటలో నిరాజనాలు



మదనపల్లె, ఏప్రిల్ 30 ప్రభాతవార్త :

రాజంపేట బిజెపి ఎంపి అభ్యర్థి నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డికి కురబలకోటలో మంగళవారం టిడిపి ఎమ్మెల్యే ఉమ్మడి అభ్యర్థి జయచంద్రారెడ్డి ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కిరణ్‌కుమార్‌రెడ్డి, దాసరిపల్లె జయచంద్రారెడ్డిలు జంగావారిపల్లె నుంచి కురబలకోట వరకు భారీ రోడ్డుషో నిర్వహించారు. రోడ్డు పొడవునా టిడిపి, బిజెపి, జనసేన నాయకులు, కార్యకర్తలు స్వాగతాలు పలికారు. అనంతరం కురబలకోట బస్టాండులో ఇరువురు అభ్యర్థులు మాట్లాడుతూ ఉమ్మడి కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో అధికారంలోకి వచ్చేందుకు ప్రజలు ఆదరించాలన్నారు. ఎమ్మెల్యే అభ్యర్థికి టిడిపికి, ఎంపి అభ్యర్థికి ఓట్లు వేసి గెలిపించాలన్నారు.

## అనాధ ఆశ్రమానికి ఉచితంగా బియ్యం పంపిణీ



మదనపల్లె, ఏప్రిల్ 30 ప్రభాతవార్త :

పట్టణంలోని కూరపర్తి సాయిచైతన్య శ్రవంతి ఎడ్యుకేషనల్ చారిటబుల్ ట్రస్టు ఆశ్రమానికి కోసువారిపల్లెకు చెందిన రొడ్డా కళావతి ఆమె తనయుడు రొడ్డా యుగంధర్‌రెడ్డిలు పది బస్తాల బియ్యాన్ని ఉచితంగా పంపిణీ చేశారు. ఆమె భర్త రొడ్డా రఘునాథ్‌రెడ్డి సంవత్సరీకం సందర్భంగా రూ.23వేలు విలువ చేసే బియ్యాన్ని ఆమె అనాధ పిల్లలకు ఏడాదిపాటు భోజనానికి సంబంధించి బియ్యాన్ని ఉచితంగా అందజేశారు. తన భర్త జ్ఞాపకార్థంగా బుద్ధిమాంద్య పిల్లలకు భోజనం నిమిత్తం బియ్యం పంపిణీ చేయడం జరిగిందన్నారు. తన భర్త ఆత్మశాంతి కలగాలని దేవున్ని ప్రార్థిస్తూ అనాధ పిల్లలను కోరడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు మేనేజింగ్ డైరెక్టర్ పద్మనాభ రెడ్డి, సెక్రటరీ బాబు, ట్రేజరర్ స్వరూపరాణిలు పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమం కొనసాగాలంటే ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయండి



గాలివీడు, ఏప్రిల్ 30(ప్రభాతవార్త):

ప్రజా సంక్షేమం కొనసాగాలంటే ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని నియోజకవర్గ ఎమ్మెల్యే సోదరుడు గడికోట సుదీప్‌రెడ్డి, మండల వైకాపా కన్వీనర్ యదుభూషణ్‌రెడ్డిలు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని గాలివీడు గ్రామ పరిధిలోని దానంరెడ్డిగారిపల్లె, జిబి వడ్డిపల్లి, నడింపల్లి, మూలపల్లి, ఈతోటివాండ్లపల్లె, బుట్టిగారిపల్లె, పక్కీరారెడ్డిగారిపల్లెలలో ముమ్మరంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు వైసీపీ ఎంపీ అభ్యర్థి మిథున్‌రెడ్డి, ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి అభ్యర్థులను గెలిపించాలని అభ్యర్థించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇంటింటికీ తిరుగుతూ వైసీపీ ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఎంపీగా మిథున్‌రెడ్డి, ఎమ్మెల్యేగా శ్రీకాంత్‌రెడ్డిలను గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంక్షేమ పథకాలు కొనసాగాలంటే ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల వైకాపా మైనార్టీ నాయకులు ఖాదర్‌మొహియుద్దీన్, పలు గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, ఆయా గ్రామాల వైఎస్ఆర్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఏపీ మోడల్ స్కూల్‌కు విద్యార్థులు ఎంపిక

బద్వేలు, ఏప్రిల్ 30 ప్రభాతవార్త

ఏపీ మోడల్ స్కూల్ 6వ తరగతి ప్రవేశం కొరకు ఏప్రిల్ నెల 21వ తేదికాశినాయన మండలం నరసాపురంమోడల్ స్కూల్‌లో జరిగిన ప్రవేశ పరీక్షలో గోపవరం మండలం శీలంవారిపలె ప్రాథమిక పాఠశాలలో 5వ తరగతి చదువుతున్న 6 మంది విద్యార్థులు నర్సాపురం మోడల్‌స్కూల్‌కు ఎంపికైనట్లు పాఠశాల ఉపాధ్యాయుడు రవిశంకర్ మంగళవారంఒక ప్రకటనలో తెలిపారు. పాఠశాలలో 5వ తరగతి చదువుతున్న సుమన్, శ్రీనిధి, పూజిత, హరిత, కార్తీక్, శ్రావణ్‌కుమార్ అనే విద్యార్థులు మోడల్ స్కూల్‌లో విద్యనభ్యసించేందుకు అర్హత సాధించారన్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయుడు రవిశంకర్ మాట్లాడుతూ ఎంపికైన విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ ఇవ్వడం జరిగిందని, మా పాఠశాల నుంచి 6వ తరగతి ప్రవేశం కొరకు నర్సాపురం మోడల్ స్కూల్‌కు6 మంది విద్యార్థులు ఎంపిక కావడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ఒకే పాఠశాల నుంచి 6 మంది విద్యార్థులు మోడల్ స్కూల్‌కు ఎంపికకావడంపై గ్రామంలోని విద్యార్థుల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు.

## సంక్షేమ సారధిని మరోసారి సీఎంను చేసుకుందాం

## - మున్సిపల్ ఇన్‌ఛార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి

పులివెందుల, ఏప్రిల్ 30, ప్రభాతవార్త ః



సంక్షేమ సారధిని మరోసారి ముఖ్యమంత్రి చేసుకుందామని మున్సిపల్ ఇన్‌ఛార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి అన్నారు. మంగళవారం పట్టణంలోని సీయోనుపురం, ఫైరింజన్ ఆఫీస్ ప్రాంతాల్లో ఇంటింటికి ఎన్నికల ప్రచారం చేపట్టారు. రాష్ట్రంలో సంక్షేమ పథకాలు ప్రజలకు నిరంతరం కొనాగాలంటే వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రి చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటికి వెళ్లి ఓటర్లను ఓట్లు అడుగుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేసిన మంచిని వివరించారు. అర్హతే ప్రామాణికంగా తీసుకుని కులమతాలకు, వర్గాలకు, ప్రాంతాలకు, పార్టీలకు అతీతంగా అభివృద్ధి, సంక్షేమాన్ని ప్రతి ఒక్కరికీ అందించిన సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి ఆశీర్వదించి పులివెందుల నియోజకవర్గ అసెంబ్లీ అభ్యర్థిగా జగన్‌మోహన్‌రెడ్డిని, కడప పార్లమెంట్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న వైఎస్ అవినాష్‌రెడ్డిలను అఖండ మెజార్టీతో గెలిపించాలన్నారు. గ్రామాలలో ప్రతి గడపగడపకు జగన్ ప్రభుత్వంలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ పథకాల గురించి వివరిస్తూ ఫ్యాను గుర్తుకు మీ ఓటు, బంగారు భవిష్యత్తుకు భరోసా అని కావున ప్రతి ఒక్కరూ ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని తెలుపుతూ కరపత్రాలను పంపిణీ చేశారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ ఎటువంటి లంచాలకు తావు లేకుండా గడప వద్దకే సంక్షేమ పథకాలను అందించడం కోసం సచివాలయం వార్డు వాలంటీరు వ్యవస్థను తీసుకువచ్చి గ్రామాభివృద్ధితో పాటు సంక్షేమ పథకాలను అందించడం జరిగిందని, ప్రభుత్వ బడులలో ఇంగ్లీష్ బోధనను తీసుకువచ్చారన్నారు. ఆరోగ్యశ్రీ పరిమితిని రూ.5లక్షల నుండి రూ.25లక్షలకు పెంచారని, మహిళా సాధికారతే ధ్యేయంగా ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేశారన్నారు. ప్రతి ఒక్కరు ఆర్థికంగా ఎదగాలని తపిస్తూ పాలన సాగిస్తున్న సీఎం జగన్‌మోహన్‌రెడ్డిని, అవినాష్‌రెడ్డిలను ఆశీర్వదించి అఖండ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అడిగారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ వరప్రసాద్, రాష్ట్ర సివిల్ సప్లైస్ డైరెక్టరు హాల్ గంగాధర్‌రెడ్డి, వైస్‌ఛైర్మన్ హాఫీజ్, జేసీఎస్‌లు పార్నపల్లె కిషోర్, చంద్రమౌళి, కోఆప్షన్ సభ్యుడు చంద్రమౌళి, కౌన్సిలర్లు లక్ష్మిభార్గవి, గంగా మహేశ్వర్‌రెడ్డి, ఖాదర్‌బాషా, దేవస్థాన మాజీ ఛైర్మన్ యేర్వ వెంకట సుబ్బయ్య, వైకాపా నాయకులు కొంగనపల్లె మురళికుమార్, పద్మనాభరెడ్డి, వీరారెడ్డి, ఎర్రగుడిపాలెం డేనియల్, తోటంశెట్టి హరికృష్ణ, సిద్దయ్య, జయప్రకాష్, పసుపులేటి రవిశంకర్, డాక్టర్ సురేంద్ర, మహిళా నాయకురాలు రాజేశ్వరి, యువజన నాయకులు ప్రదీప్‌కుమార్‌రెడ్డి, సిద్దయ్య, తదితరులు పాల్గొన్నారు.

## మహిళా మండలి వైఎస్సార్‌కు కంచుకోట
## ఎంపీ పెద్దిరెడ్డి వెంకట మిథున్‌రెడ్డి




పీలేరు, ఏప్రిల్ 30 ప్రభాతవార్తః

రాష్ట్రంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని స్తంభాలు వలె నిలబెడుతున్న మహిళా మండలి పార్టీకి విజయసార ధులని రాజంపేట వైఎస్సార్ పార్టీ ఎంపీ అభ్యర్థి పెద్దిరెడ్డి వెంకట మిథున్‌రెడ్డి అన్నారు. బహిరంగ సభలో ఆయన ప్రసంగిస్తూ మాజీ సీఎం నారా చంద్రబాబునాయుడు అవ్వాతాతలకు ఒకటో తేదీన పెన్షన్ అందకుండా తమ అనుచర గ్రహాన్ని రెచ్చకొట్టి మోసం చేశారు. అదేవిధంగా మోసకారి చంద్రబాబును నమ్మితే ప్రజలు నట్టేట మునిగినట్లే అని ఎంపీ అన్నారు. పీలేరు నియోజకవర్గ పరిధిలో ఉన్న సన్న, చిన్న కారు రైతులు నవ్వుతూ బ్రతకాలన్నా హంద్రీనీవా కాలువను పూర్తిచేసి అడవిపల్లె ప్రాజెక్టు ద్వారా నియోజకవర్గంలో ఉన్న చెరువులను నీటితో నింపి ప్రభుత్వ ఫలాలను అందిస్తేనే

రైతులు సంతోషంగా ఉంటారని, వారి సంతోషం కోసం ఎన్నికలు పూర్తైన అనంతరం మొట్టమొదటిగా హంద్రీ నీవా కాలువలను పూర్తిచేసి పేదల ముఖాలలో వెలుగులు నింపేందుకు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కషిచేస్తుందని ఆయన అన్నారు. అదేవిధంగా వద్దులు, వితంతువులు, ఒంటరిమహిళలకు ప్రతి నెల క్రమం తప్పకుండా ఒకటోతేదీన పెన్షన్ అందించాలంటే మరోసారి వైఎస్సార్ పార్టీని ఆశీర్వదించాలని ఆయన కోరారు. ఈసమావేశంలో ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి, రాష్ట్ర మాజీ మార్కెఫెడ్ ఛైర్మన్ నల్లారి తిమ్మారెడ్డి , మైనారిటీ కార్పోరేషన్ ఛైర్మన్ డాక్టర్ ఇక్బాల్‌అహ్మద్

వైఎస్సార్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## కనువిందుగా రామలింగేశ్వర స్వామి వారి రథోత్సవం





అలరించిన కోలాటం, చెక్క భజన పెద్ద ఎత్తున పాల్గొన్న భక్తులు

ప్రొద్దుటూరు అర్బన్, ఏప్రిల్ 30, ప్రభాతవార్త: ఓం నమో రామలింగేశ్వరా..అంటే వైభవంగా రామలింగేశ్వర స్వామి వారి రథోత్సవం మంగళవారం రామేశ్వరం పురవీధుల్లో సాగింది. పెన్నానది తీరాన సాక్ష్యాత్తు శ్రీరామచంద్రునిచేప్రతిష్టితమైన రామలింగేశ్వర స్వామి వారి ఆలయంలో జరుగుతున్న శ్రీ రాజరాజేశ్వరి దేవి సమేత శ్రీముక్తి రామలింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా తొమ్మిదవ రోజు రథోత్సవం వైభవంగా నిర్వహించారు. ముందుగాఆలయ మూలవిరాట్టులకు ప్రత్యేక గోక్షిర, పంచామృతాభిషేకాలు, పూజలు, అలంకరణ, అభిషేకాలు నిర్వహించారు. ఆలయంలో సంకల్పము, విఘ్నేశ్వర పూజ, హోమము, పంచామృత అభిషేకాలు, అనంతరం పూజమంటపములో ప్రత్యేక పూజా కార్యక్రమాలు అనంతరం 10గంటలకు రథం మీద స్వామి వారి అమ్మవార్లను చేర్చిన తరువాత ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కోలాటం, చెక్కభజన, నరసరావుపేట తీన్మార్ తప్పెట్లు,మంగళ వాయిద్యములు, మేళ తాళముల నడుమ అశేశ భక్త జనులు ఓం నమః శివాయ నామస్మరణలు చేస్తుండగా తేరు మీద స్వామి వారి గ్రామోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. మధ్యాహ్నం బ్రాహ్మణ సమారాధనకార్యక్రమంలో పెద్దఎత్తున బ్రాహ్మణ పండితులు పాల్గొన్నారు. దేవస్థానం దగ్గర దాదాపు 4000మంది భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ పాలకమండలి ఛైర్మెన్ రాజారెడ్డి, ఈఓ నరసయ్య,పాలకమండలి సభ్యులు పెద్దఎత్తున భక్తులు పాల్గొన్నారు.

## టిడిపి అభ్యర్ధులను గెలిపించండి
## -అభివృద్ధికి బాటలు వేయండి



ప్రొద్దుటూరు, ఏప్రిల్ 30, ప్రభాతవార్త: ప్రొద్దుటూరు మండలం సోములవారిపల్లె గ్రామ పంచాయతీలో మంగళవారం తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి నంద్యాల వరదరాజుల రెడ్డి, ఎంపీ అభ్యర్థి భూపేష్ రెడ్డిలు సైకిల్‌గుర్తుపై ఓటు వేసి గెలిపించి అభివృద్ధికి బాటలు వేయాలని మాజీ ఎంపీపీ రాఘవరెడ్డి, టిడిపి బీసీ నాయకులు చల్లా రాజగోపాల్ యాదవ్‌లు ఎన్నికల ప్రచారం నిర్వహిస్తూ ఓటర్లను అభ్యర్ధించారు. ఈ కార్యక్రమంలో మాజీసర్పంచ్ సాంబశివుడు యాదవ్, చెక్క నాగేశ్వరరావు, పిల్లకత్తుల వెంకటేష్, ఆదినారాయణ యాదవ్, బండి శివ, సీతంపల్లి రమణ, ఈశ్వర్ రెడ్డి, గంగాధర్ యాదవ్ పాల్గొన్నారు.

## కడప వాసికి పిహెచ్డి డాక్టరేట్ ప్రధానము..



కడప నగరంలో నివసిస్తున్న ప్రభుత్వ డిగ్రీ కళాశాల లెక్చరర్ కె వి రమణకు జవాహర్లాల్ నెహ్రూ టెక్నాలజికల్ యూనివర్సిటీ అనంతపురం వారు పీహెచ్డీ డాక్టరే ట్ పట్టాన్ని ఇవ్వడం జరిగినది. కె వి. రమణ తను చేసిన రీసెర్చ్ ఎక్స్ప్లోరేషన్ ఆఫ్ ట్రామటిక్ ఎక్స్పీరియన్స్ ఇన్ స్వెత్తులోన అలెక్సీ విచ్ అనే రష్యా కు చెందిన నోబెల్ ప్రైజ్ గ్రహీత వారి మీద తన రీసెర్చ్ చేయడం జరిగినది. ఈమె మొదటి రెండో ప్రపంచ యుద్ధం లో స్త్రీల యొక్క పాత్ర, వారిని విస్మరించిన విధానము, రష్యా ఆఫ్ఘనిస్తాన్ లో రష్యా సోల్జర్స్ దుర్మరణం, వుక్రీన్ లోని చెర్నోబిల్ విపత్తు, రష్యా విభజన తదితర అంశాల పైన కేవీ రమణ తన చేసిన థీసిస్ జవహర్లాల్ నెహ్రూ టెక్న్ లాజికల్ యూనివర్సిటీ నందు థీసిస్ సమర్పించి తదుపరి డాక్టరేట్ ను పొందారు. డా.జకోబ్, ప్రొఫెసర్ చిత్ర ల పర్యవేక్షణలో రీసెర్చ్ జరిగినది. ప్రస్తుతం కె.వి రమణ రాజంపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో ఆంగ్ల అధ్యాపకునిగా పనిచేస్తున్నారు. పీహెచ్డీ అవార్డు కావడం పట్ల కళాశాల ప్రిన్సిపల్, అధ్యాపకులు సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు.

## అంగన్వాడి కేంద్రాన్ని అకస్మాత్తుగా తనిఖీ
### - ఎన్నికల పరిశీలకుడు ఐ.ఏ.ఎస్. ఓం ప్రకాష్



రాయచోటి పట్టణంలోని ప్రాజెక్ట్ లో మాసాపేట-3 అంగన్వాడీ కేంద్రమును ఎలక్షన్ అజర్వర్ శ్రీ.ఓం ప్రకాష్ ఐ.ఏ.యస్ ఆకస్మిక తనిఖీ చేశారు . ఈ సందర్భంగా మంగళవారం ఆయన మాట్లాడుతూ అంగన్వాడీ సేలవను చాలా బాగున్నాయని కొనియాడారు, అంగన్వాడీ కేంద్రములో నిర్వహించే యాక్టివిటీస్ బాగున్నాయని, పిల్లలకు వండిపెట్టే మధ్యాహ్న భోజనం నాణ్యతగా ఉన్నాయని తెలియజేశారు .ఈ కార్యక్రమములో ఐ.సి.డి.యస్ పి.డి డి.శశికల , సూపర్వైజరు సుగుణ, అంగన్వాడీ కార్యకర్త ఇర్షద్ బేగం, సహాయకురాలు లక్ష్మీ కొండమ్మ మరియు డిస్ట్రిక్ కో ఆర్డినేటర్ సైఫుల్లా తదితరులు పాల్గొన్నారు.

### నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ ఆధ్వర్యంలో
## ఘనంగా రెడ్డితోట. అబ్రహం వీడ్కోలు

35 సంవత్సరాల సుదీర్ఘ కాలం పాటు కండక్టర్ గా పని చేసి ఆర్టీసీ అభివృద్ధికి ఎంతగానో కృషిచేసి అందరి మన్ననలు పొందిన మన రెడ్డితోట.అబ్రహం పదవీ విరమణ చేసిన సందర్భంగా నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా వీడ్కోలు పలికారు..ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా బద్వేల్ డిపో మేనేజర్ సార్ గారు హాజరై అబ్రహం గారి సేవలను కొనియాడారునేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ సీనియర్ నాయకులు అబ్రహం గారు వీడ్కోలు సమావేశానికి యూనియన్ తరపున అధిక సంఖ్యలఉద్యోగస్తులు మరియు డిపో కార్యదర్శి డి చంద్రయ్య ,అధ్యక్షులు సూరా జనార్ధన్ రావు సిసిఎస్ డెలివేట్ కే మల్లికార్జున గారు మరియు గ్యారేజ్ సెక్రటరీ నాగేంద్ర పాల్గొనిసేవలను కొనియా డుతూ ఘనంగా వీడ్కోలు పలికారు..





## పోలింగ్ ప్రక్రియలో
## మైక్రో పరిశీలకుడు పాత్ర అత్యంత కీలకమైనది
### జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి అభిషిక్త్ కిషోర్

రాయచోటి, రాజంపేట, కోడూరు, ఎన్నికల జనరల్ అబ్జర్వర్ ఓంప్రకాష్ బంకర్

మైక్రో అబ్జర్వర్లు బాధ్యతగా విధులు నిర్వహించాలి

కవిత మన్నికేరి, తంబళ్లపల్లె, మదనపల్లె, పీలేరు, పుంగనూరు జనరల్ అబ్జర్వర్

ఎన్నికల నిర్వహణలో మైక్రో అబ్జర్వర్లు అప్రమత్తంగా ఉండాలిలి

జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి అభిషిక్త్ కిషోర్

రాయచోటి, గ్రామీణ

పోలింగ్ ప్రక్రియలో మైక్రో అబ్జర్వర్ల పాత్ర అత్యంత కీలకమైనదని రాయచోటి, రాజంపేట, కోడూరు, ఎన్నికల జనరల్ అబ్జర్వర్ ఓంప్రకాష్ బంకర్ మైక్రో అబ్జర్వర్లకు సూచించారు.మంగళవారం రాయచోటి పట్టణంలోని సుధా కన్వెన్షన్ హాల్ నందు సాధారణ ఎన్నికలు - 2024లో భాగంగా మైక్రో అబ్జర్వర్ లకు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎన్నికల జనరల్ అబ్జర్వర్ ఓంప్రకాష్ బంకర్ మాట్లాడుతూ... ఎన్నికల్లో మైక్రో అబ్జర్వర్ల పాత్ర అత్యంత కీలకమైనదని ఎన్నికల కమీషన్ సూచనలను మైక్రో అబ్జర్వర్ లు తప్పనిసరిగా పాటించాలన్నారు. మైక్రో అబ్జర్వర్లు ఎన్నికల నిర్వహణలో వారికి కేటాయించిన విధులు, బాధ్యతల పట్ల పూర్తిగా అవగాహన కలిగి ఉండాలన్నారు. శిక్షణలో ఇచ్చే అంశాల పట్ల పూర్తిగా అవగాహన కలిగి ఉండాలన్నారు. పోలింగ్ కేంద్రాలలో ఏంచేయాలనే అంశంపై ఇప్పటి నుంచే స్పష్టత ఉండాలన్నారు. అనంతరం జనరల్ అబ్జర్వర్ కవిత మన్నికేరి, మాట్లాడుతూ...మైక్రో అబ్జర్వర్లు బాధ్యతగా విధులు నిర్వహించాలన్నారు.మైక్రో అబ్జర్వర్ లకు శిక్షణ కార్యక్రమం అత్యంత ముఖ్యమైనదని ఎన్నికల్లో అప్రమత్తంగా మైక్రో అబ్జర్వర్లు విధులు నిర్వహించాలన్నారు. మైక్రో అబ్జర్వర్లు పోలింగ్ స్టేషన్లలో వారి పాత్ర ఏమిటి అనేది స్పష్టంగా తెలుసుకొని వారికి వచ్చే సందేహాలను నివృత్తి చేసుకొని ఎన్నికలను ప్రశాంతంగా జరిగేలా చూడాలన్నారు. ఎక్స్ పెండిచర్ అబ్జర్వర్ వైభవ్ శుక్ల మాట్లాడుతూ....ఎన్నికల నిర్వహణలో మైక్రో అబ్జర్వర్లు అప్రమత్తంగా ఉండి అభ్యర్థులు ఖర్చు చేసే డబ్బు మొత్తం వివరాలు ఎప్పటికప్పుడు రిజిస్టర్ లలో జాగ్రత్తగా నమోదు చేయాలన్నారు.జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి అభిషిక్త్ కిషోర్ మాట్లాడుతూ....మైక్రో అబ్జర్వర్లు అంకితభావంతో పని చేసి సజావుగా విధులు నిర్వహించాలన్నారు. మైక్రో అబ్జర్వర్లు ఎన్నికల నిర్వహణ అధికారులందరినీ పరిచయం చేసుకొని విజయవంతంగా పోలింగ్ నిర్వహించేందుకు కృషి చేయాలన్నారు. జిల్లాలో 1609 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని, పోలింగ్ కేంద్రాల్లో అన్ని వసతులు ఏర్పాటు చేయడం జరిగిందని మైక్రో అబ్జర్వర్లు జాగ్రత్తగా వారికి కేటాయించిన విధులను నిర్వహించాలన్నారు. మైక్రో అబ్జర్వర్లకు అవసరమైన సహాయ సహకారాలు జిల్లా యంత్రాంగం అందిస్తుందని, అబ్జర్వర్లకు కేటాయించిన




బాధ్యతలను నమ్మకంతో చేయాలని, ఏవైనా సందేహాలు, సమస్యలు ఉంటే వెంటనే తెలియజేసి పరిష్కరించుకోవాలన్నారు. ఈ సందర్భంగా మైక్రో అబ్జర్వర్లు ఎన్నికల్లో ఎలాంటి పాత్ర పోషించాలి, వారి విధులు తదితర అంశాలపై పూర్తిస్థాయిలో శిక్షణ కల్పించారుఈ కార్యక్రమంలో జిల్లాలోని మైక్రో అబ్జర్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్ వివేకాను చంపిన వారికి ఓటు వేయవద్దు - డాక్టర్ సునీతరెడ్డి

వీరపునాయునిపల్లె, ఏప్రిల్ 30, ప్రభాతవార్త ః

మాజీమంత్రి వైఎస్ వివేకాను చంపిన వారికి ఓటు వేయవద్దని ఆయన కుమార్తె డాక్టర్ సునీత అన్నారు. వీరపునాయునిపల్లె మండలంలో కాంగ్రెస్, కమ్యూనిస్టు పార్టీల నాయకులు మంగళవారం సుడిగాలి పర్యటన నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని పాలగిరి, గోనుమాకులపల్లె, వీరపునాయునిపల్లె, సంగాలపల్లె, గంగిరెడ్డిపల్లె, ఉరుటూరు, కీర్తిపల్లె, పాయసంపల్లె, తదితర గ్రామాల్లో కాంగ్రెస్, కమ్యూనిస్టు నాయకులు విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా సునీతరెడ్డి మాట్లాడుతూ తన తండ్రి వైఎస్ వివేకానందరెడ్డి ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండేవారన్నారు. వారి సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుని పరిష్కరించే వారన్నారు. ఇప్పుడు ఉన్న ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి అందుబాటులో ఉంటున్నాడా అని ప్రశ్నించారు. ప్రజలు నిందితుడికి ఓటేస్తారా? మంచి వారికి ఓటేస్తారా? అని ఆమె ప్రశ్నించారు. వైఎస్ షర్మిళకు ఓటు వేస్తే ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటుందని, అందుకే ఆమెను గెలిపించాలని కోరారు. మాజీ రాజ్యసబ సభ్యులు డాక్టర్ ఎన్.తులసిరెడ్డి మాట్లాడుతూ ఈ ఎన్నికలలో కడప పార్లమెంటులో కాంగ్రెస్ పార్టీ జెండా, కమలాపురం అసెంబ్లీ నియోజకవర్గంలో కాంగ్రెస్ పక్షం సీపీఐ జెండాలు ఎగరడం తథ్యమన్నారు. ప్రజలు మార్పు కోరుకుంటున్నారన్నారు. రైతులు, రైతుకార్మికులు, ఉద్యోగులు, నిరుద్యోగులు, మహిళలు, మందుబాబులు, సర్పంచులు, కాంట్రాక్టర్లు ఈ విధంగా సమాజంలో అన్నివర్గాల వారు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం పట్ల, రాష్ట్రంలోని జగన్ ప్రభుత్వం పట్ల తీవ్ర వ్యతిరేకతతో ఉన్నారన్నారు. బీజేపీ చేతిలో రాష్ట్రానికి చెందిన ప్రాంతీయ పార్టీలు కీలుబొమ్మలుగా, కట్టుబానిసలుగా తయారయ్యాయన్నారు. టీడీపీకి ఓటు వేసినా, జగన్‌కు ఓటు వేసినా బీజేపీకి వేసినట్లేనని తులసిరెడ్డి స్పష్టం చేశారు. రాష్ట్రానికి ప్రత్యేకహోదా, ప్రత్యేక ప్యాకేజీ ఇవ్వకుండా, కడపజిల్లా స్టీల్ ప్లాంటు ఏర్పాటు చేయకుండా, పోలవరం పూర్తి చేయకుండా, బీజేపీ రాష్ట్రానికి తీరని ద్రోహం చేసిందన్నారు. మీ అమూల్యమైన ఓటును హస్తం గుర్తుకు వేసి కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కోరారు.



ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్మిక విభాగం రాష్ట్ర అధ్యక్షుడు చెప్పలి పుల్లయ్య, ఏపీసీసీ ఎన్నికల పరిశీలకుడు చిలకా విజయ్‌కుమార్, సింగం రామకృష్ణారెడ్డి, ఎన్ఎస్పి రాష్ట్ర కార్యదర్శి సుబ్బారెడ్డి, రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు శ్యామలాదేవి, జాదవ్‌అశోక్‌రావు, యశ్వంత్, నరసింహారెడ్డి, అమర్, ఉత్తన్న, బాలం సుబ్బరాయుడు, వినయ్, పెద్ద ఎత్తున కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రతిభ విద్యార్ధులకు ప్రోత్సాహకాలు




మదనపల్లెక్రైం, ఏప్రిల్ 30 ప్రభాతవార్త :

ఇంటర్‌మీడియట్ పరీక్షాఫలితాల్లో ప్రతిభ కనపరచిన విద్యార్థులకు ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో మంగళవారం ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ఆర్.క్రిష్ణవేణి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతానికి చెందిన బాలికలు పట్టుదలతో విద్యను అభ్యసించి జిల్లా స్థాయిలో ప్రతిభ కనపరచడం అభినందనీయమన్నారు. జూనియర్ కళాశాల అధ్యాపకులు విద్యార్థులను అభినందించి నగదు ప్రోత్సాహకలను అందజేసిన సన్మానించారు. ఈకార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ బాలక్రిష్ణమూర్తి, సూర్యశేఖర్‌రెడ్డి, భవానిదేవి, వనజ, విష్ణుప్రియ, మోహన్‌బాబు, హాజీరా, జ్యోతి, సిబ్బంది పాల్గొన్నారు.

## చిన్నమండెంలో టీడీపీ ప్రచారానికి
## ప్రజల నుండి భారీ స్పందన



చిన్నమండెం, ఏప్రిల్ 30(ప్రభాతవార్త):

మండల కేంద్రంలో మంగళవారం నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో టీడీపీకి ప్రజల్లో భారీ స్పందన కనిపించింది. రాయచోటి నియోజకవర్గ అసెంబ్లీ టీడీపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డికి ఓటు వేద్దాం మన రాయచోటిని అభివృద్ధి చేసుకుందామంటూ రాంప్రసాద్‌రెడ్డికి మద్దతుగా చిన్నమండెం మండల కేంద్రంలోని లూలూ సూపర్ మార్కెట్ నుంచి మోతీనగర్, బీసీ కాలనీ, బస్టాండులలో టీడీపీ నాయకులు బొంబాయి ఏజాస్‌ఖాన్ ఆధ్వర్యంలో ఇంటింటికీ వెళ్లి జోరుగా ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా టీడీపీ, జనసేన, బీజేపీ పార్టీలు ఉమ్మడిగా ప్రవేశపెట్టిన మేనిఫెస్టోను ప్రజలకు వివరిస్తూ ప్రచారం చేశారు. పింఛన్లు రూ.4 వేలు కుటుంబంలో ఎందరున్నా ప్రతి విద్యార్థికి సంవత్సరానికి రూ.15 వేలు, ఏడాదికి 3 గ్యాస్ సిలిండర్లు ఫ్రీ, ఉచిత కుళాయి, ఆర్టీసీలో మహిళలకు ఉచిత ప్రయాణం, రైతుకు ఏడాదికి రూ.20 వేలు పెట్టుబడి సహాయం, మెగా డీఎస్సీ, పేదలకు 2 సెంట్ల స్థలం, లక్ష రూపాయలు పెళ్లి సహాయం, పండుగ కానుకలు తదితర ప్రజోపయోగ పథకాలపై ప్రజలు భారీగా స్పందించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, వందలాది కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.